శతకాలు

# దాశరథి శతకము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని తెలుగు భక్తి వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ ఫౌండేషన్ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) తెలుగు భక్తి వారి వెబ్ సైట్: www.telugubhakti.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో తెలుగు భక్తి వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.


Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123



" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## తెలుగు భక్తి వారి వెబ్ సైట్:

## http://www.telugubhakti.com/



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# దాశరధీ శతకము(తాత్పర్య సహిత)

కంచెర్ల గోపన్న (రామదాసు)



ఓం శ్రీ సాయి రాం

# దాశరథీ శతకము

## 17వ శతాబ్దము భద్రాచలరామదాసు విరచితము

దాశరథీ శతకమును కంచర్ల గోపన్న (భద్రాచల రామదాసు), అను పరమ భక్తగణ్యుడు భక్త్యావేశమున ఆశువుగా చెప్పెను. ఇతను 17వ శతాబ్ధికి చెందినవాడు. రాముని బల పరాక్రమమును, గుణ గణములను పొగడుటయే ఇందు కానవచ్చును.

1. శ్రీ రఘురామ, చారు తులసీ దళధామ, శమక్షమాది శృం
గార గుణాభిరామ; త్రిజగన్నుత శౌర్య రమాలలామ దు
ర్వార కబంధరాక్షస విరామ; జగజ్జనకల్మషార్ణవో
త్తారకనామ భద్రగిరి దాశరథీ కరుణా పయోనిధీ.

ఈ పద్యములన్నియు భద్రాచలములో వెలసిన రామచంద్రుని మీదనే! మంగళకరమయిన ఇక్ష్వాకు వంశమునజన్మించి తులసి పేరులు మెడకొని, శమ క్షమాది శృంగార గుణములను తాల్చి వీరులైనటువంటి కబంధుడుమొదలైన రాక్షసుల సంహరించినటువంటి, లోకములను కాపాడు నటువంటి ఓ రామా! నీకు మంగళము, నీవు మా పాపములను బాపుము.

2. రామ విశాల విక్రమ పరాజిత భార్గవరామ సద్గుణ
స్తోమ పరాంగనా విముఖ సువ్రతకామ వినీల నీరద
శ్యామ కకుత్థ్సవంశ కలశాంబుధి సోమ సురారిదోర్బలో
ద్దామ విరామ భద్రగిరి దాశరథీ కరుణా పయోనిధీ.

ఓరామా, అనంతమైన పరాక్రమముచే , పరశురాముని గర్వభంగ మొనర్చి,ఏక పత్నీ వ్రతమును తాల్చి, మేఘమువంటి శరీరఛాయకలిగిఇక్ష్వాకుకుల వంశచంద్రుడివై, రాక్షసులను చంపు వాడవు.

3. అగణిత సత్యభాష, శరణాగతపోష, దయాలస ఝ్ఝరీ
విగత సమస్తదోష, పృథివీసురతోష, త్రిలోక పూత కృ
ద్గగనధునీ మరంద పదకంజ విశేష మణిప్రభా ధగ
ద్ధగిత విభూష భద్రగిరి దాశరథీ కరుణాపయోనిథీ.

ఓ రామా! నీవుసత్యమునే పలుకు వాడవు. శరణా గత రక్షణము నీకు వెన్నతో బెట్టిన విద్య, పాపాలను హరించువాడవు. బ్రాహ్మణులను బ్రోచు వాడవు. కరుణా సముద్రుడవు. ఆకాశగంగలోని పద్మములం దలి పుప్పొడిచే అలంకరింపబడిన పాదములు కలిగి, ప్రకాశించే ఆభరణములు గలవాడవు.

4. రంగ దరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరంపరో
త్తుంగ తమఃపతంగ, పరితోషితరంగ, దయాంతరంగ స
త్సంగ ధరాత్మజాహృదయసారసభృంగ నిశాచరాబ్జమా
తంగ శుభాంగ భద్రగిరి దాశరథీ కరుణాపయోనిథీ.

ఓ రామా! నీవు తేజోవంతులు, పరాక్రమముగల శత్రువులను జయించిన వాడవు. గరుత్మంతుడినే గుర్రముగా కలవాడవు. కష్టములనే కారు చీకట్ల తొలగించి, సజ్జనులతో స్నేహము చేసే దయాశీలివి. తామర వంటి సీతాదేవి హృదయమును తుమ్మెదవలె చూరగొని, తామరవంటి రాక్షసుని ఏనుగు వలె తుదముట్టించు వాడవు. మంగళప్రదమైన ఆకారము కలవాడవు.

5. శ్రీద సనందనాది ముని సేవిత పాద దిగంతకీర్తి సం
పాద సమస్త భూతపరిపాల వినోద విషాద వల్లికా
చ్ఛేద ధరాధినాథకుల సింధు సుధామయపాద నృత్తగీ
తాది వినోద భద్రగిరి దాశరథీ కరుణాపయోనిథీ.

ఓ దశరథ రామా! కరుణా పయోనిధి! నీవు సర్వసంపదలు ఇచ్చువాడవు. సునందుడు మొదలైన ఋషు లతో కొలువ బడ్డ పాదములుకలవాడవు. నీ కీర్తి కొలుచుటకు కొలబద్దలేదు. రాజ చంద్రుడవు. ఆటపాట లతో ఆనందించెడి వాడవు.

6. ఆర్యులకెల్లమ్రొక్కి వినతాంగుఁడనై రఘునాథ భట్టరా

చార్యుల కంజలెత్తి కవి సత్తములన్ వినుతించి కార్య సౌ
కర్యమెలర్చ నొక్క శతకం బొనఁగూర్చి రచింతునేఁడు తా
త్పర్యమునన్ గ్రహింపుమిది దాశరథీ కరుణా పయోనిధీ.

ఈ శతకము రచించుట నాప్రజ్ఞకాదు, వినయముతో శరీరమును వంచి, పూజ్యులయిన పెద్దలకు, రఘునాథ భట్టాచార్యులకు మ్రొక్కి, కవులను స్తుతించి చేసిన పని ఇది. దాని లోని లోపములనెంచక భక్తిని చూసి గ్రహింపుము.

7. మసకొని రేఁగుబండ్లకును మౌక్తికముల్ వెలవోసినట్లు దు
ర్వ్యసనము జెంది కావ్యము దురాత్ములకిచ్చితి మోసమయ్యె నా
రసనకుఁబూతివృత్తి సుకరంబుగ జేకుఱనట్లు వాక్సు ధా
రసములు చిల్క బద్యముఖరంగమునందు నటింపవయ్య సం
తసమును జెంది భద్రగిరి దాశరథీ కరుణా పయోనిధీ.

కరుణాపయోనిధీ! దశరథరామా! రేగు పండ్లకు ఆశబడి ముత్యములను ఇచ్చినట్లు, దుష్టుల యోగ్యత నెరుగక నా కవిత నంకితమిచ్చిమోసపోయినాను. నీవే నా జిహ్వాకు పరిశుద్ధత కలుగునట్లుగా నా నాలుక ఆనెడి రంగస్థలమున నీవు నిలచి,నటించి నా పద్యములను రమణీయములుగా తీర్చిదిద్దుము.

8. శ్రీరమణీయ హార! యతసీ కుసుమాభ శరీర! భక్త మం
దార ! వికారదూర! పరతత్త్వ విహార! త్రిలోకచేతనో!
ద్ధార! దురంతపాతక వితాన విదూర! ఖరాదిదైత్య కాం
తార కుఠార! భద్రగిరి దాశరథీ కరుణా పయోనిధీ.

ఇంద్రియజేతవైన ఓ రామా! నీవు లక్ష్మీకాంతితో విలసిల్లుతున్న హారములు ధరించి, నీల మేఘశ్యాముడవై, మాకోర్కెలను తీర్చుతూ మా పాపాలనుహరించుతూ, ఖరాదులైప రాక్షసాటవికి గొడ్డలివంటి వాడవై మము ఎల్లవేళలాకాపాడుము.

9. దురిత లతా లవిత్ర! ఖర దూషణ కానన వీతిహోత్ర! భూ
భరణ కళా విచిత్ర! భవబంధ విమోచన సూత్ర! చారు వి
స్ఫుర దరవింద నేత్ర! ఘన పుణ్యచరిత్ర! వినీలభూరి కం

ధర సమగ్రాత! భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ నీలమేఘశ్యామా! నీవు పాపములనే తీగలను గొడ్డలితో నరకుతూ, రాక్షసాటవికి అగ్నిహోత్రుడవై చెలగి, మా సంసారబంధవిమోచన కావించి మమ్ము రక్షింపుము. భూభారమును భరించే కళగలిగిన వాడవు. తేజో వంతమైన కమలముల వంటి కన్నులు కలవాడవు. మేఘచ్ఛాయగల పుణ్యచరితుడవు.

10. కనకవిశాలచేల! భవ కానన శతకుఠారధార! స
జ్జన పరిపాలశీల! దివిజస్తుత సద్గుణ కాండ! కాండ సం
జనిత పరాక్రమ క్రమ విశారద! శారదకందకుంద చం
దన ఘనసార సార యశ దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ దాశరథీ! నీరూపువర్ణనా తీతము. బంగారు వస్త్రము ధరించి పదునైన గొడ్డలితో సంసారమనెడి అడవిని నాశనం చేసి సజ్జనులను రక్షించు వాడవు. దేవతలచే స్తుతించ బడునట్టి గుణములు కలిగినవాడవు, అగ్ని వంటి శౌర్యపరాక్రమములతో నిండి, శరత్కాల మేఘములు, మల్లెలు, మంచిగంధమువలె పరిమళించు చు, కర్పూరము వంటి స్వచ్ఛమైన కీర్తికలవాడవు!

11. శ్రీరఘువంశతోయధికి శీతమయూఖుఁడవైన నీపవి
త్రోరుపదాబ్జముల్ వికసితోత్పల చంపక వృత్తమాధురీ
పూరిత వాక్ప్రసూనములఁ బూజలొనర్చెదఁ జిత్తగింపు మీ
తారకనామ భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రఘువంశ సుధాంబుధి చంద్రా! శ్రీ రామా! సంసార బంధములనుండి తొలగించి జనులను తరింపజే యు నామము కలిగిన దాశరథీ! నీ పద పద్మములను ఉత్పల చంపకమాలిక లనెడి పద్యపు పూవుల పూజ జేయనిమ్ము.

12. గురుతరమైన కావ్యరస గుంభన కబ్బుర మంది ముష్కరుల్
సరసుల మాడ్కి సంతసిల జాల రదెట్లు శశాంక చంద్రికాం
కురుముల కిందు కాంతమణికోటి స్రవించిన భంగి వింధ్య భూ
ధరమును జాఱునే శిలలు దాశరథీ కరుణాపయోనిధీ.

మంచి కావ్యము కేవలం రసజ్ఞులే ఆదరిస్తారు. కాని రసహీనులు ఆదరించలేరు కదా! అది ఎట్లనచంద్రుని కిరణముల కరుగునది చంద్ర కాంత శిలలే, కాని వింధ్యపర్వతము మీది రాళ్ళు కరిగి ద్రవించవు కదా!

13. తరుణీకులేశ నా నుడులఁదప్పులు గల్గిన నీదునామ స
ద్విరచితమైన కావ్యము పవిత్రము గాదె వియన్న దీజలం
బరుగుచు వంకయైన మలినాకృతిఁబాఱినదన్మహాత్త్యముం
దరమె గణింపనెవ్వరికి? దాశరథీ కరుణాపయోనిధీ.

సూర్య వంశశ్రేష్టా! శ్రీరామా! నీ పేరుతో రచింపబడిన కావ్యము ఎన్ని దోషము లయిన పలుకుతున్నప్పటికీ పవిత్ర మయినదే కదా! అది ఎట్లనగా ఆకాశగంగా జలము వంకరగా ప్రవహించినను, పైకి మురికిగా కని పించినను. ఆ గంగ యొక్క మహాత్మ్యము లెక్కించుట సాధ్యమా?

14. దారుణపాతకాబ్ధికి సదా బడబాగ్ని భవకులార్తి వి
స్తారద వానలార్చికి సుధారసవృష్టి దురంత దుర్మతా
చార భయంకరాటవికిఁజండ కఠోర కుఠారధార నీ
తారకనామ మెన్నుకొన దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా! నీ నామము పాపములను బాపునది, సంసార సాగరమును దహించుచేయునది. విస్త ృతముగా వ్యాపించిన దుఃఖజ్వాలలను ఆర్పివేసే అమృతవర్షము చెడుమతాచారములను ఖండించు గొడ్డలివంటిది.

15. హరునకు నవ్విభీషణున కద్రిజకున్ దిరుమంత్రరాజమై
కరికి నహల్యకున్ ద్రుపదకన్యకు నార్తి హరించుచుట్టమై
పరగినయట్టి నీ పతితపావననామము జిహ్వ పై నిరం
తరము నటింపజేయుమిఁక దాశరథీ కరుణాపయోనిధీ.

పావనరామా! నీ నామము శివునకు, విభీషణునకు, పార్వతికి శ్రేష్టమైన మంత్రమైనట్లే, గజేంద్ర, అహల్య, ద్రౌపదులకు కష్టములను తొలగించు చుట్టుమైనట్లే, నీ నామమును అన్ని వేళల నా నాలుక పై నాట్యమా డునట్లు చేయుము.

16. ముప్పునఁగాలకింకరులు ముంగిటవచ్చినవేళ, రోగముల్

గొప్పరమైనచోఁగఫము కుత్తుకనిండినవేళ, బాంధవుల్
గప్పినవేళ, మీస్మరణ గల్గదో నాఁటి కిప్పుడే
తప్పకచేతు మీభజన దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా! ఆపద సమయములోను, వృద్ధాప్యములోను, మరణము సంభవింప బోవునపుడు, గొంతు యందు కఫము నిండి యున్నపుడు, బంధువులు చుట్టుముట్టినపుడు నీ నామ స్మరణ చేయ గల్గుదునో లేదో, నాకు వీలైనపుడే నీ నామ స్మరణ జేసెదను.ఎంత చక్కగా సెలవిచ్చాడు? మనమంతా ఈ పై సమయాల్లో తల్చుకోవచ్చులే అనుకుని దైవ స్మరణకి దూరమవుతున్నాము. అందరము కంఠతా పట్టవలసిన శతకమిది.

17. పరమదయానిధే, పతిత పావన నామ, హరేయటంచు సు
స్థిరమతులై సదా భజన సేయు మహాత్ముల పాదధూళి నా
శిరమున దాల్తు మీరటకు జేరకుడంచు యముండు కింకరో
త్కరముల కానబెట్టునఁట దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ శ్రీరామా! పతితులను పావనము చేయు నామముకలిగిన రామా! నీ నామ స్మరణ జేయు భక్తుల పాద ధూళి నా శిరమున దాల్చెదను ఎందుకంటే యమభటులు ఆ ధూళి వున్న చోటుకు రారు.

18. అజునకు దండ్రివయ్యు, సనకాదులకున్, బరతత్త్వమయ్యు స
ద్ద్విజ మునికోటికెల్లఁ బరదేవతయ్యు, దినేశ వంశ భూ
భుజులకు మేటి వయ్యూ, బరిపూర్ణుఁడవై వెలుగొందుపక్షిరా
డ్ధ్వజ మిముఁబ్రస్తుతించెదను దాశరథీ కరుణా పయోనిధీ.

ఓ పరిపూర్ణమూర్తి, శ్రీరామా! నువ్వు బ్రహ్మకు తండ్రివి సనక సనందాది మునులకు ఉత్కృష్టమైన దైవమును గరుడ కేతనము కలవాడవు సూర్యవంశములలో రాజశ్రేష్ఠుడవు.అట్టి నిన్ను స్తుతించెదను.

19. పండిత రక్షకుం డఖిల పాపవిమోచనుఁ డబ్జసంభవా
ఖండలపూజితుండు, దశకంఠ విలుంఠన చండకాండ కో
దండ కళాప్రవీణుండను తావకకీర్తివధూటి కిత్తు బూ
దండలు గాఁగ నాకవిత దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా! నా కవిత్వ మనే పూలదండలు నీ యొక్క కీర్తి కాంతకు అంకితమిస్తున్నాను. నీ కీర్తి కాంత ఎటు వంటి దంటే నీవు రావణుడి తలలను ఒక్కవేటున తెగనరికిన విలు విద్యా ప్రవీణుడవని, దేవతా కోటి పూజలందే వాడవని, పాపాలను హరియించే వాడి వని ఇన్ని సద్గుణాలు నావే అని పలికేటటువంటిది.

20. శ్రీ రమ సీతగాఁగ నిజ సేవకబృందము వీరవైష్ణవా
చారజనంబుగాఁగ విరజానది గౌతమిగా వికుంఠ ము
న్నారయ భద్రశైల శిఖరాగ్రముగాఁగ వసించు చేతనో
ద్ధారకుడైన విష్ణుడవు దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా! భద్రగిరి లో వెలసి యున్న నీవు సాక్షాత్తూ ఆ విష్ణుమూర్తివే అది ఎట్లనగా వైకుంఠమే భద్రగిరి. విరజానదియే గోదావరి. లక్ష్మిదేవియే సీత. అచటి పరివారమే వీరవైష్ణవమతస్థులు. అలాంటి నీవు మమ్ములనుద్ధరించుటకు ఇక్కడ శ్రీ రామ చంద్రుడి వైనావు.

21. కంటి నదీతటంబుఁ బొడగంటిని భద్రనగాధివాసమున్
గంటి నిలాజతనూజ, నురు కార్ముక మార్గణ శంఖచక్రముల్
గంటిని, మిమ్ము లక్ష్మణునిఁ గంటి, కృతార్థుడనైతి నో జగ
త్కంటక దైత్యనిర్థళన దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ దాశరథీ! నా జన్మ పరమ పావనమైనటు వంటిది. అది ఎందుకంటావేమో నాకనుల పండుగగా ఇక్కడ (భద్రాచల) గోదావరీ నదివడ్డున వెలసిన శ్రీరామ చంద్రుడ వైన నిన్ను, లక్షణుని, నీ అంకస్థ అయిన సీతా దేవిని, గొప్పవైన మీ ధను ర్బాణములను, శంఖచక్రములను చూచితిని.(భద్రాద్రి రాముడికి శంఖ చక్రాలు, ధనుర్బాణాలు ఉంటాయి.)

22. హలికునకున్ హలాగ్రామమున నర్థము సేకురుభంగి, దప్పి చే
నలసటఁజెందువానికి సురాపగలో జలమబ్బినట్లు, దు
ర్మలినమనోవికారినగు మర్త్యునినన్నొడఁగూర్చినీపయిం
దలఁపు ఘటింపఁజేసితిని దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ దాశరథి! నాకు అచంచలమైన భక్తి నిచ్చి రైతునకు నాగేటి చాలున ఫలితమిచ్చినట్లు, దాహార్తికి ఆకాశ గంగ నీరిచ్చినట్లు, మురికియైన వికారమైన మనస్సుగలవాడైన నన్ను సవరించి నీమీద మనసు పెట్టు నట్లు, నిన్ను కొలుచునట్లు చేసితివి.

23. కొంజక తర్కవాదమను గుద్దలిచేఁ బరతత్త్వభూస్థలిన్
రంజిలఁద్రవ్వ, గన్గొనని రామనిధానము నేఁడుభక్తి సి
ద్ధాంజనమందు హస్తగతమయ్యె భళీ యనఁగా మదీయహృ
త్కంజమునన్ వసింపుమిఁక దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామచంద్రా! తర్కవాదముతో తవ్వినను కనుగొనలేని నిధివంటివాడవు, ఈ రోజు భక్తితో తయారు చేయబడిన అంజనమునందు, నీవు నాకై దొరికితివి. నన్నెప్పుడు వదలకుండ నా హృదయ కమలము నందు నివసింపుము.

24. రాముఁడు ఘోరపాతక విరాముఁడు సద్గుణకల్పవల్లి కా
రాముఁడు షడ్వికారజయ రాముఁడు సాధుజనావనవ్రతో
ద్దాముడు రాముడే పరమదైవము మాకని మీయడుంగుగెం
దామర లే భజించెదను దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా! నీవు దీన జనోద్ధరుడవు. పాతకవిరాముడవు. సద్గుణములకు కల్పతరువువు, కామక్రోధాలను జయించిన వాడవు, నిన్నే దైవముగా నమ్మిన మమ్ము ఉత్తమగుణములు కలవాడి వైన నువ్వుకాపాడుము.

25. చక్కెఱమాని వేముదినఁ జాలినకైవడి మానవాధముల్
పెక్కురు బక్కదైవముల వేమఱుగొల్చెద రట్లుకాదయా
మ్రొక్కిన నీకె మోక్షమొసంగిన నీవ యీవలెం
దక్కన మాటలేమిటికి దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా! నిశ్చలమైన భక్తితో నిన్నే కొలిచెడి వారిని నీవు విడువవు. కాని ఇది తెలియక కొందరు హీనులు, పంచదారని విడచి వేపచేదును రుచిచూసినట్లు, నిన్ను విడిచి అల్పదైవములను పూజించుచున్నారు.

26. 'రా' కలుషంబులెల్ల బయలంబడద్రోచిన 'మా' కవాటమై

దీకొని ప్రోచునిక్కమని ధీయుతులెన్నఁ దదీయవర్ణముల్
గైకొని భక్తిచే నుడువఁగానరు గాక విపత్పరంపరల్
దాకొనునే జగజ్జనుల దాశరథీ కరుణాపయోనిధీ.

'రామా' అను నీ దివ్య నామాక్షరములు పాపములను హరియించుటకు పుట్టినిల్లు. 'రా' అన్న అక్షరం పలకటం వల్ల పాపములన్నీ బయటికి పోతాయి. 'మ' అన్న అక్షరం పలకటం వల్ల నోరు మూసుకొని తలుపు వలె కాడుతుంది. ఓ దయాసముద్రా అట్టి నీ నామము భజించని వాడు మూర్ఖుడే కదా!

27. రామహరే కకుత్థ్సకులరామ హరే రఘురామరామ శ్రీ
రామ హరే యటంచు మది రంజిల భేకగళంబులీల నీ
నామము సంస్మరించిన జనంబు భవంబెడబాసి తత్పరం
దామ నివాసులౌదురఁట దాశరథీ కరుణాపయోనిధీ.

కాకుత్సవంశమున జన్మించిన శ్రీ రామా! నీ నామము పలుమార్లు భజించిన ముక్తి దాయకమవును కదా! మోక్షము పొందుట వలన తిరిగి పుట్టనేరు కదా!

28. చక్కెఱ లప్పకున్ మిగుల జవ్వని కెంజిగురాకు మోవికిన్
జొక్కపు జుంటి తేనియకుఁ జొక్కిలుచుం గనలేరుగాక నే,
డక్కట రామనామ మధురామృతమానుటకంటె సౌఖ్యమా
తక్కిన మాధురీ మహిమ దాశరథీ కరుణాపయోనిధీ.

రామనామస్మరణ అన్ని తీపి వస్తువుల కన్న మధురాతి మధురాతి మధురమయినది. అవి ఏవన చక్కెర లోని తీపిదనము, స్త్రీ ఎఱ్ఱని పెదవి. పట్టుతేనె. ప్రాపంచిక విషయాలలో ముంచి తేల్చే తీయని వస్తువుల కన్నాఆస్వాదించగలిగితే భగవానుని నామము ఎంతో మధురమని కవి చెప్పకనే చెప్పుతున్నాడు.

29. అండజవాహ నిన్ను హృదయంబున నమ్మినవారి పాపముల్
కొండలవంటివైన వెసఁగూలి నంశిపకయున్నె సంతతా
ఖండల వైభవోన్నతులు గల్గక మానునె మోక్షలక్ష్మికై
దండ యొసంగకున్నె తుద దాశరథీ కరుణాపయోనిధీ.

గరుత్మంతుని వాహనముగా గల ఓ రామా! నిన్ను మనస్ఫూర్తిగా నమ్మిన వారి కొండంత పాపము లైనను కొనగోట మీటెదవు. వారికి అఖండ ఐశ్వర్యములు ఇచ్చెదవు. మరణానంతరము ముక్తి నొసగెదవు. నీ దయకు అవధి లేదుకదా!

30. చిక్కని పాలపై మిసిమిఁజెందిన మీఁగడ పంచదారతో
మెక్కిన భంగి నీ విమల మేచకరూప సుధారసంబు నా
మక్కువ పళ్లెరంబున సమాహిత దాస్య మనేటి దోయిటన్
దక్కెనటంచు జుఱ్ఱెదను దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా! చిక్కని పాలమీదనున్న, చక్కని మీగడను, తియ్యని పంచదారతోకలిపి, ఎంచక్కా ప్రీతితో తినిన ట్లుగా. మీగడా వంటి నీ రూపము. నా ప్రేమ యనెడి పళ్ళెము నందు కూర్చబడినది. అది నాకు దాస్య ము అనెడి దోసిళ్ళలో లభించినట్లుగా భావించి. నిన్ను నా మనసులో నిలిపి నీ నామస్మరణ చేసెదను.

31. సిరు లిడ సీత, పీడ లెగజిమ్ముటకున్ హనుమంతుఁడార్తి సో
దరుఁడు సుమిత్రసూతి దురితంబులు మానుప, రామనామముం
గరుణ దలిర్ప, మానవులఁ గావగ బన్నిన వజ్రపంజరో
త్కరము గదా భవన్మహిమ, దాశరథీ కరుణాపయోనిధీ.

నీ మహత్యము చే నీవు సీతాదేవిచే సిరి సంపదలు ఇప్పించుచు, హనుమంతునిచే బాధలు తొలగించు తూ, లక్ష్మణునిచే సంకటముల తొలగించుతూ నీ నామముచే పాప హరణ చేయుచున్నావు. ఇదియంత యు నీవు నిర్మించిన వజ్రముతో కూడిన గూడువంటి రక్షణ వాసములే కదా!

32. హలికులిశాంకుధ్వజ శరాసన శంఖ రథాంగ కల్పకో
జ్జ్వల జలజాత రేఖలును సాంకములై కనుపట్టుచున్న మీ
కలిత పదాంబుజ ద్వయము గౌతమపత్ని కొసంగినట్లు నా
తలఁపునజేర్చి కావగదె? దాశరథీ! కరుణాయోనిధీ!

అహల్యను శాపవిముక్తను చేసిన మీ పాదములందు నాకు నిశ్చల భక్తి కల్గుగాత. నీ పాదములందు నగలు, వజ్రము, అంకుశము, ధ్వజము, విల్లు, చక్రము, కల్పవృక్షమువలె పద్మరేఖలు స్పష్టముగా కనపడుచు ప్రకాశించుచున్నవి.

33. జలనిధిలోన దూఱి కులశైలము మీటి ధరిత్రిగొమ్మునన్
దలపడ మాటి రక్కసుని యంగము గీటి బలీంద్రునిన్ రసా
తలమున మాటి పార్థివకదంబము గూల్చినమేటి రామ! నా
తలఁపున నాటి రాఁగదవె దాశరథీ కరుణా పయోనిధీ.

ఓ దాశరథీ! రామా! కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ మూర్తి వై పాపులనుద్ధరించిన వాడా సముద్రములో ప్రవేశించితివి, మందర పర్వతమును పైకెత్తితివి, భూమిని నీ కోరలతో పైకి ఎత్తితివి. హిరణ్యకశిపుడిని చీల్చితివి. బలిచక్రవర్తిని పాతాళమునకు తోసితివి. అట్టి నీవు నామనస్సునందు నిలువగ రావా!

34. భండన భీముఁడా ర్తజన బాంధవుఁడుజ్జ్వల బాణ తూణ కో
దండ కళాప్రచండ భుజతాండవకీర్తికి రామూర్తికిన్
రెండవ సాటి దైవమిఁక లేఁడనుచున్ గడకట్టి భేరికా
డాండ డడాండ డాండ నినదంబులజాండమునిండ మత్త వే
దండము నెక్కి చాటెదను దాశరథీ కరుణాపయోనిధీ.

శ్రీరాముని మించిన దైవము, పోటీకాగల వీరుడు లేడని ఏనుగుని అధిరోహించిదుందుభి మ్రోగించుచూ చాటించెదను. ఎందుకనగా నువ్వు యుద్ధమునందు అరవీరభయంకరుడివి, దుఃఖితులకు బంధువుకు, మేటి విలుకాడివి. ఈ పద్యములో శబ్దాలంకారము బాగుంది. దుందుభి మ్రోగితే వచ్చే శబ్దాన్ని పద్యంలోనే చొప్పించాడు కవి

35. అవనిజకన్నుదోయి తొగలందు వెలింగెడు సోమజానికీ
కువలయనేత్ర గబ్బి చనుఁగొండలనుండు ఘనంబ! మైథిలీ,
నవనవ యౌవనంబను వనంబునకున్ మదదంతి వీవెకా!
దవిలి భజింతు నెల్లపుడు దాశరథీ కరుణాపయోనిధీ.

సీతామనోహరడైన నిన్ను ఎల్లవేళల సేవించు చుందును. నీవు సీతాదేవి నేత్రములనెడి పద్మముల వికసింపజేయు చంద్రుడివి. ఆమె వక్షములను ఎదుర్కొను మేఘముడవు. ఆమె యవ్వనమనే అరణ్యములో తిరుగాడే ఏనుగువు.

36. ఖరకరవంశజా విను మఖండిత భూత పిశాశ డాకనీ
జ్వర పరితాప సర్వభయ వారకమైన భవత్పదాబ్జ వి
స్ఫురదురువజ్రపంజరముఁ జొచ్చితి నీయెడ దీనమానవో
ద్ధర బిరుదాంక మేమఱకు దాశరథీ కరుణాపయోనిధీ.

దీనజనోద్ధారకుడవైన నీవు నన్ను భయంకరమైన ఈ తి బాధల నుండి కాపాడుము. భయంకర భూత, ప్రేత, పిశాచములవలన, వ్యాధులవలన సర్వభయములకు అడ్డుపడే నీ పాద పద్మములందున్న వజ్రపంజరములోనికి శరణార్థినై ప్రవేశించితిని.

37. జుఱ్ఱెదమీ కథామృతము, జుఱ్ఱెద మీపదకంజ తోయమున్
జుఱ్ఱెద రామనామమున జొబ్బిలుచున్న సుధారసంబు, నే
జుఱ్ఱెద జుఱ్ఱు జుఱ్ఱుఁన రుచుల్ గనువారి పదంబుగూర్చ వే
తఱ్ఱులతోడి పొత్తిడక దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా! నీ కథలనే విని, నీ పాదపద్మములను కడిగిన నీటికి తాగెదను. నిత్యము నీ యందే భక్తి నిలిపి నీ లీలల యందే నాధ్యాస నుంచి నీ భక్తుల తోనే నాకు సహవాస మొనర్చుము.

38. ఘోరకృతాంతవీరభటకోటికి గుండెదిగుల్ దరిద్రతా
కార పిశాచ సంహరణ కార్య వినోది వికుంఠ మందిర
ద్వార కవాట భేది నిజ దాస జనావళికెల్ల ప్రొద్దు నీ
తారకనామ మెన్ను కొన దాశరథీ కరుణాపయోనిధీ.

నీ నామ మహత్యమే యమభటులను పారదోలి పిశాచ ఆకారము కలిగిన దరిద్రతను పారద్రోలి నిన్ను నిత్యము జపించు వారికి వైకుంఠ ద్వారముల తెరిపించును. అట్టి వారంటే యమభటులు కూడా భయకంపితులగుదురు.

39. విన్నఁప మాలకింపు రఘువీర నహిప్రతిలోకమందు నా
కన్న దురాత్ముఁడున్ బరమకారుణికోత్తమ! వేల్పులందనీ,
కన్న మహాత్ముఁడున్ బతిత కల్మష దూరుఁడు లేఁడు నాగ వి
ద్వన్నుత నీవె నాకుగతి దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా నా విన్నపము శ్రద్ధగా విను. ముల్లోకాలు గాలించిననూ నా వంటి పాపాత్ముడు లేడు. దేవతలలో నీ వంటి దైవం లేడు. పాపాత్ముడనైన నా పాపములను పొగొట్టి నీ సన్నిధిని చేర్చుకోదగిన దైవము నీవే.

40. పెంపునఁదల్లివై కలుషబృంద సమాగమ మొందకుండ ర
క్షింపను దండ్రివై మెయి వసించు దశేంద్రియ రోగముల్ నివా
రింపను వెజ్జవై కృప గుఱించి పరంబు దిరంబుగాఁగ స
త్సంపద లియ్య నీవె గతి దాశరథీ కరుణాపయోనిధీ.

నీవే నాకు తల్లిని, తండ్రిని, వైద్యుడవు, సర్వము నీవే అయి నన్ను నీ సన్నిధికి చేర్చుకొమ్ము. నన్ను పోషించుటలో తల్లిగ, చేడు సావాసములనుండి రక్షించు తండ్రిగా, దేహమునందలి ఇంద్రియ నిగ్రహమును కలిగించు వైద్యుడిగ నాకు నువ్వే దిక్కు.

41. కుక్షి నజాండపంక్తు లోనగూర్చి చరాచర జంతుకోటి సం
రక్షణ సేయు తండ్రివి పరంపర నీ తనయుండనైన నా
పక్షము నీవు గావలదె పాపములెన్ని యొనర్చినన్ జగ
ద్రక్షక కర్తవీవె కద దాశరథీ కరుణాపయోనిధీ.

జగముల నేలే దాక్షిణ్యమూర్తి! నీవు కడుపులో అనేక బ్రహ్మాండములను పదిలముగా నిలిపినవాడవు. చేతనములను, అచేతనములను రక్షించు దైవానివి. నీ ప్రపంచములోని అణువునైన నన్ను నా పాతకముల నుండి రక్షింపుము.

42. గద్దఱియోగి హృత్కమల గంధ రసానుభవంబుఁ జెందు పె
న్నిద్దపుగండుఁదేఁటి, ధరణీసుత కౌఁగలి పంజరంబునన్
ముద్దులు గుల్కు రాచిలుక, ముక్తినిధానమ, రామరాఁగదే
తద్దయు నేఁడు నాకడకు దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా! నీవు యోగి హృదయ కమలముల నుండెడి తుమ్మెదవు, సీతాదేవి బాహు పంజరమునకు రామ చిలుకవు. వాటినుండి విముక్తుడవై నాకడకు వచ్చినన్ను కాపాడుము.

43. కలియుగ మర్త్యకోటి నినుఁగన్గొగరానివిధంబొ, భక్తవ

త్సలతవహింపవో, చటుల సాంద్రవిపద్దశవార్ధిఁగ్రుంకుచోఁ
బిలిచినఁబల్క వింతమఱపే, నరులిట్లనరాదు గాక నీ
తలఁపునలేదె సీతచెఱ దాశరథీ కరుణాపయోనిధీ.

పిలిచినా పలుక వేమి నాదైవమా? కలి యుగములో భక్తుల మొర వినగ లేవా?మానవులను మరిచితివా? నీ వాత్సల్యము తొలగిపోయినదా! మమ్ము కరుణింప లేవా! సముద్రమనెడు ఆపదలో మునుగుతూ ఎంత పిలచినను పలుకవేమి? మా యందు ఇంత మరుపా? అనకూడదు కాని రావణుని చేత సీతదేవి పొందిన చెర మరచినావా? కానగ రావా! ఓ రామా! శ్రీరామా!

44. జనవర మీకథాళి వినసైఁపక కర్ణములందు ఘంటికా
నినద వినోదముల్ సలువు నీచునకున్ వరమిచ్చినావు ని
న్న నయమునమ్మి కొల్చిన మహాత్ముల కేమియొసంగెదో సనం
దననుత మాకొసంగుమయ దాశరథీ కరుణాపయోనిధీ.

నీ కథలను వినలేక చెవులకు గంటలు కట్టుకున్న ఘంటాకర్ణుడి వంటి నీచులనే ఉద్దరించినవాడా ఓ శ్రీరామ చంద్రా! సనక సనందనాది మునులను కాపాడినట్లే నన్నుకాపాడు.

45. పాపము లొందువేళ రణ పన్నగ భూత భయజ్వరాదులం
దాపద నొందువేళ భరతాగ్రజ మిమ్ము భజించువారికిన్
బ్రాపుగ నీవుఁ దమ్ముఁడిరుపక్కియలన్‌జని తద్విపత్తి సం
తాపము మాన్పి కాతురట దాశరథీ కరుణాపయోనిధీ.

సంకట హరణా! రామభద్రా! పాపములు సమీపించు వేళలయందు, సంగ్రామ వేళలయందు, సర్పభీతి పొందునప్పుడు, జ్వరముల వంటి దుఃఖములు కలుగునప్పుడు, నీ భక్తులను ఆయా కష్టములనుండి కాపాడువుట కదా? నీవును, నీ సోదరులును నన్ను కాపాడేందుకు రక్షగా నిలువండి తండ్రీ!

46. అగణితజన్మకర్మదురితాంబుధిలో బహుదుఃఖ వీచికల్
తెగిపడ నీఁదలేక జగతీధవ నీ పదభక్తి నావచే
దగిలి తరింపఁగోరితిఁ బదంపడి నాదు భయంబు మాన్పవే
తగదని చిత్తమందిడక దాశరథీ కరుణాపయోనిధీ.

ఈ సంసార సాగరమును, నాపూర్వజన్మ కర్మ పరిపక్వములను ఈదలేక నిన్ను వేడుకుంటున్నాను. దయ దలిచి నన్ను కాపాడు దయా శరధీ. నీ పాదముల వద్ద భక్తి ఆనెడి పడవచేత బైటపడవలనెను కొనుచుం టిని.

47. నేనొనరించు పాపము లనేకములైనను నాదు జిహ్వకుం
బానక మయ్యె మీ పరమపావననామము తొంటిచిల్కరా
మా ననుఁగావుమన్న తుదిమాటకు సద్గతిఁజెందెఁగావునన్
దాని ధరింపగోరెదను దాశరథీ కరుణాపయోనిధీ.

పాపాల బ్రోచు దశరధ రామా! నేను పాపినైనను నీ నామామృతము పానకము వలె తియ్యగానున్నది.నీవు చిలుకను నీ నామ ముచ్చరించిన కాచినట్లే నీ నామాను రక్షుడనైన నన్ను కూడా కాపాడుము.

48. పరధనముల్ హరించి, పరభామల నంటి, పరాన్నమబ్బినన్,
మురిపమ, కాని మీఁదనగు మోస మెఱుంగదు మానసంబు, దు
స్తర మిది, కాలకింకర గదాహతి పాల్బడనీక మమ్ము నే
తఱి దరజేర్చ కాచెదవొ దాశరథీ కరుణాపయోనిధీ.

మేము పరాయి సొమ్మకాసించినా, పరస్త్రీ వ్యామోహం పొందినా, పరాన్నభోజనం కోరినా, అవివేకు లమై ఘోరాతి ఘోరములైన పాపములు చేసినను మమురక్షించటయే నీ వంతు. 'తప్పులు చేయుట మా వంతు, దండన పొందుట మావంతు, దయ చూడటమే నీ వంతు' దయా శరధీ! దాశరధీ! మమ్మ కాపాడుము. యమదూతల శిక్షల నుంచి కాపాడుము స్వామీ.

49. చేసితి ఘోరకృత్యములు, చేసితి భాగవతాపచారముల్
చేసితి నన్యదైవములఁజేరి భజించిన వారి పొందు, నేఁ
జేసిన నేరముల్ దలచి చిక్కులఁబెట్టకు మయ్య నీ
దాసుడనయ్య, భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

నే చేసిన నేరము లెంచక ఓరామా! ఎన్నో ఘోరములు చేసితిని, భగవంతుని యందు తప్పులు చేసితిని, అన్యదేవతలను కొలచి వారి యొక్క స్నేహములు చేసితిని. అయినను నీ దాసుడనైన నన్ను కాపాడుము.

50. పరులధనంబుఁజూచి పరభామలఁజూచి హరింపగోరు మ
దుర్గురుతర మానసంబనెడు దొంగనుబట్టి నిరూఢదాస్య వి
స్ఫురిత వివేకపాశములఁజుట్టి భవచ్చరణంబనే మరు
త్తరువున గట్టి వేయగదె దాశరథీ కరుణాపయోనిధీ.

పరాయి సొమ్మమీద మక్కువ, పరస్త్రీ వ్యామోహం కలిగించే నా మనసనే దొంగను నీ సేవచే ప్రకాశించిన జ్ఞానము అనే తాళ్ళతో బంధించి, నీ పాదములనే కల్పవృక్షమునకు కట్టివేయుము.

51. సలలిత రామనామ జపసార మెఱంగను గాశికాపురీ
నిలయుఁడగాను, మీచరణ నీరజరేణు మహాప్రభావముం
దెలియ సహల్యగాను, జగతీవర నీదగు సత్యవాక్యముంజెా
తలఁచినుతింప నాతరమె దాశరథీ కరుణాపయోనిధీ.

నీ లీలలు స్మరించి పొగడుట నా వశము కాదు. నేను కాశీపురమున నివసించు శివుడిని కాను, నీపాద ధూళి మహత్యము తెలుపగల అహల్యను కాను, నీ నామ మహత్యము పొగడగల విభీషణుడను కాను. అయిననూ దయా శరధి వైన నీవు నన్ను కాపాడుట నీకు ధర్మమే!

52. పాతకులైన మీ కృపకుఁబాత్రులుగారె తలంచిజూడ జ
ట్రాతికిఁగల్గె భావన మరాతికి రాజ్యసుఖంబుగల్గె దు
ర్జాతికిఁబుణ్యమబ్బె గపిజాతిమహత్త్వమునొందెఁగావునం
దాతవ యెట్టివారలకు దాశరథీ కరుణాపయోనిధీ.

కోరిన కోర్కెలను తీర్చే కల్పతరువైనటువంటి నీ నామ స్మరణ భాగ్యమును కలుగజేయుము. రాయిగా మారిన అహల్యకు శాపవిమోచన కలిగెను. శత్రువు సోదరుడైన విభీషణునకు రాజ్యసౌఖ్యము కలిగెను. తక్కువకులమునకు చెందిన శబరి, గుహునకు పుణ్యము కల్గెను. వానర జాతి మహత్త్వము పొందెను.

53. మామక పాతకవ్రజము మాన్పనగణ్యము, చిత్రగుప్తుడే
మేమని వ్రాయునో? శమనుడేమివిధించునొ? కాలకింకర
స్తోమమొనర్చుటేమొ, వినచొప్పడ దింతకుమున్నె దీన చిం
తామణి యెట్లుకాచెదవొ? దాశరథీ కరుణాపయోనిధీ.

నా పాపములులెక్కకు అందనివి. చిత్రగుప్తుడు, యముడు, కాల కింకరులు ఏమిచేసినా అంతకుపూర్వమే భక్త చింతామణి వయిన నీవు నన్ను కాపాడెదవు.

54. దాసిన చుట్టమా శబరి దాని దయామతి నేలినావు. నీ
దాసుని దాసుఁడా గుహుండు తావకదాస్య మొసంగినావు నే
జేసిన పాపమా! వినుతి చేసినగావవు గావుమయ్య నీ
దాసులలోన నేనొకడ దాశరథీ కరుణాపయోనిధీ.

శబరి నీకు చుట్టమా?కాదే! అయినను ఆమె ఇచ్చిన ఎంగిలి పండ్లను తిని, ఆమెను మోక్షమొసగితివి. గుహుడు నీ దాసుడా? కాదే? అయినను అతనికి నీ సేవ చేయు బాగ్యమునిచ్చితిని. నేను ఏ పాపముచేసి తినని నన్ను కాపాడకుంటివి.శబరి,గుహులు నీకు దగ్గర వారయినట్లేనన్నుకూడ నీ చెంతచేర్చుకొనుము.

55. దీక్షవహించి నాకొలఁది దీనుల నెందఱిఁగాచితో జగ
ద్రక్షక! తొల్లి యాద్రుపదరాజతనూజ తలంచి నంతనే
యక్షయమైన వల్వలిడి తక్కట నామొఱఁజిత్తగించి
ప్రత్యక్షము గావదేమిటికి దాశరథీ కరుణాపయోనిధీ.

లోక రక్షకుడైనటువంటి శ్రీరామా! ద్రుపద రాజ తనయ మొర వినిన వెంటనే అక్షయమైన వలువల నిచ్చి కాపాడిన రీతి నన్ను కూడా కాపాడుము. నాపార్థనను కూడా విని సాక్షాత్కరించుము.

56. నీలఘనాభమూర్తివగు నిన్నుఁగనుంగొనిఁగోరివేడినన్
జాలముసేసి డాగెదవు, సంస్తుతి కెక్కిన రామనమ మే
మూలను దాచుకోగలవు, ముక్తికి బ్రాపది పాపమూల కు
ద్దాలముగాదె మాయెడల దాశరథీ కరుణాపయోనిధీ.

నీల మేఘశ్యాముడవయిన నీ రూపము దాచుకొనగలవేమోకాని, నీ నామ మహిమను దాచలేవుకదా! అదే మాకు మోక్షకారకమవుతున్నది.

57. వలదు పరాకు భక్తజన వత్సల, నీ చరితంబు వమ్ము గా
వలదు పరాకు నీబిరుదు వజ్రమువంటిదిఁగానకూరకే

వలదు పరాకు నాదురితవార్ధికి దెప్పవుగా మనంబులో
దలతుమెకా నిరంతము దాశరథీ కరుణాపయోనిధీ.

దీన వత్సల బిరుదాంకితుడగు ఓ రామా! అన్ని వేళలా నిన్ను తలచే మాపట్ల నీకు పరాకు వలదుజాగ్రత్త సుమా! దీన వత్సలుడనే వజ్రము వంటి అభేద్యమైన బిరుదు వ్యర్థము కాకుడదు. నా పాపసము ద్రమందు నావవై నన్ను నిరంతరము కాపాడవలెను స్వామీ!

58. తప్పలెఱుంగలేక దురితంబులు సేసితి నంటి నీవు మా
యప్పవు గావు మంటి నిక నన్నులకున్ నుదరంట నంటి నీ
కొప్పిదమైన దాసజను లొప్పినబంటుకు బంటు నంటి నా
తప్పల కెల్ల నీవె గతి దాశరథీ కరుణాపయోనిధీ.

ఏదో తెలియక తప్పులు చేశాను స్వామీ కాని నన్ను తండ్రివలె రక్షింపుము. అన్యదైవములను ఎరుగను. నీకు నచ్చిన నీ దాసజనులు మెచ్చిన నీ సేవకుని వంటివాడను. నీవే నన్ను నాతప్పులనుండి కాచవలెను.

59. ఇతఁడు దురాత్ముడంచు జను లెన్నఁగ నాఅడిగొంటి నేనెపో
పతితుండ నంటినోపతితపావన మూర్తివి నీవు గల్గ నే
నితురల వేఁడనంటి, నిహ మిచ్చిన నిమ్ము వరం బొసంగుమీ
యతులితరామనామ మధురాక్షపాళి నిరంతరంబు హృ
ద్గతమని నమ్మి కొల్చెదను దాశరథీ కరుణాపయోనిధీ.

నన్ను దుర్మార్గుడని, పాపాత్ముడని అంటే అననీ జనులు. పతితపావనుడవైన నీ కరుణ ఉండగా వేరెవరినీ పూజించను. నువ్వు ఇహలోక సుఖములు ఇస్తే ఇయ్యి. కాని నాకు కావలిసింది మోక్షము. రామ అనే మధురాక్షరములు సాటిలేని మోక్షమొసంగునని ధృఢముగా నమ్మి నిన్ను కొలుస్తున్నాను.

60. అంచితమైన నీదు కరుణమృతసారము నాదుపైన బ్రో
క్షించినఁజాలు; దాన నిరసించెద నాదురితంబు లెల్ల, దూ
లించెద వైరివర్గ, మెడలించెదఁగోర్కుల, నీదు బంటనై
దంచెద గాలకింకరుల, దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ దయాసాగరా అత్యంత గొప్పదైన నీ దయ నామీద కొంచెం చిలికితే చాలు, ఆ అండచూసుకొని నా పాపముల నెల్ల తిరుస్కరించెదను, శత్రుసముదాయమును పారదోలెదను, కోర్కెలను తొలగించెదను. నీ నామస్మరణ చేస్తూ నీ బంటునై యమభటులను సైతం తరిమికొట్టెదను.

61. జలనిధులేడు నొక్క మొగి జక్కికిఁదెచ్చె శరంబు, ఱాతి నిం
పలరఁగ జేసె నాతిగఁ బదాబ్జపరాగము, నీ చరిత్రముం
జలజభవాది నిర్జరులు సన్నుతి సేయఁగ లేరు గావునం
దలప నగణ్యమయ్యెయది దాశరథీ కరుణాపయోనిధీ.

నీ బాణము సప్తసముద్రములను ఒక్కచోటికి తెచ్చినది. నీ పాదధూళి రాతిని నాతిగ మార్చినది. నీ మహత్యము నెంచుటకు బ్రహ్మాదిదేవతలకు కూడ శక్యము కాదు మరినేనెంతటి వాడను.

62. కోతికిశక్యమా? యసుర కోటుల గెల్వనుఁగెల్చెబో, నిజం
బాతనిమేన శీతకరుఁడౌట దవానలుఁడెట్టివింత? మా
సీత పతివ్రతామహిమ, సేవక భాగ్యము, మీ కటాక్షమున్
ధాతకు శక్యమా పొగడ, దాశరథీ కరుణాపయోనిధీ.

దాశరథీ! కరుణా పయోనిధీ! నీ అద్భుత మహిమవలనే ఒక కోతి కోట్లమంది రాక్షసులనుగెల్చి దావానలమును చల్లబర్చుకోగల్గింది. అట్టి నీ మహిమ, సీతాదేవి పాతివ్రత్య మహిమ, వర్ణింప బ్రహ్మకైనను సాధ్యమా!

63. భూపలలామ రామ రఘుపుంగవరామ త్రిలోకరాజ్య సం
స్థాపన రామ మోక్షఫలదాయకరామ మదీయపాపముల్
పాపఁగదయ్యరామ నిను బ్రస్తుతి చేసెదనయ్యరామ సీ
తాపతిరామ భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

శ్రీ రామా! జానకీపతీ! రాజ శ్రేష్టుడయినటువంటి నీవు రఘువంశజులలో గొప్పవాడవు, ముల్లోకములలో రాజ్యములను స్థాపించెడి వాడవు, మోక్షము నిచ్చెడి వాడవు. అట్టి నీవు నా పాపములను పోగొట్టి నన్ను రక్షింపుము.

64. నీ సహజంబు సాత్త్వికము, నీవిడిపట్టు సుధాపయోధి, ప
ద్మాసనుఁడాత్మజుండు, గమలాలయ నీ ప్రియురాలు, నీకు సిం
హాసనమిద్ధరిత్రి గొడు గాకస మక్షులు చంద్రభాస్కరుల్
నీ సుమతల్ప మాదిఫణి నీవెసమస్తము గొల్చునట్టి నీ
దాసులభాగ్యమెట్టిదయ దాశరథీ కరుణాపయోనిధీ.

నిను సేవించే భక్తుల భాగ్యమే భాగ్యము. ఏలయన సత్వగుణ ప్రధానుడవయిన నీవు విశ్వరూపివికదా. పాల సముద్రమే నీవిడిది, బ్రహ్మదేవుడు నీ తనయుడు. లక్ష్మీదేవి నీ భార్య. ఈ భూమి నీకు సింహాసనము. ఆకాశము గొడుగు. సూర్యచంద్రులే రెండుకళ్ళు. ఆదిశేషుడే పూలపాన్పు.

65. ధారుణి జాఁపజుట్టిన విధంబునఁగైకొన హేమనేత్రుఁడ
వ్వారిధిలోన దాఁగినను వానివధింప వరాహమూర్తివై
ధారుణిఁదొంటికైవడిని దక్షిణశృంగమున్ ధరించి వి
స్తార మొనర్చితీవెకద దాశరథీ కరుణాపయోనిధీ.

రామా! రాతిని నాతిగ చేయుట ఒక వింత, నీటిలో మునగకుండ రాళ్ళను తేలునట్లుచేయుట మరొకవింత గావచ్చు గానీ, నిన్ను స్మరించిన వారికి నీవు మోక్షము నొసగుట ఆశ్చర్యము కానేకాదు.

66. పెట పెటనుక్కుకంబమును భీకరదంగ నఖాంకురప్రభా
పటలము గప్ప నుప్పతిలి భండనవీధి నృసింహభీకర
స్ఫుటపటు శక్తి హేమకశిపున్ విదశించి సురారి వట్టి సం
తటఁగృపఁజూచితీవెకద దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ లోకపావనమూర్తీ! నాకు దైవము, తల్లి, తండ్రి, దాత, గురువు, మిత్రుడు నీవేయని భావించుచుండగా, నేను చేసిన పాపములు నాకు మనోవికారము కలిగించి, దుష్టచింతనను కలిగించుచున్నవి. దాశరధీ! నీ ఉత్కృష్టమయిన దయచే నాపాపపు ఆలోచనలను పోగొట్టినన్ను కాపాడుము. అదే పదివేలు.

67. పదయుగళంబు భూగగన్ భాగములన్ వెననూని విక్రమా
స్పదమగు సబ్బలీంద్రునొక పాదమునం దలక్రిందనొత్తి మే
లొదవజగత్త్రయంబు బురుహూతునకియ్యవె వటుండవైన చి

త్సదలమూర్తి వీవెకద దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా! ఇంద్రభోగములనుభవించినా ఆశకు అంతు ఉండదు. మేరుపర్వతమంత ఆస్తి ఉన్నాకూడా ఒక్క కాసుకూడా వెంటరాదు. తెలిసీ, తెలియక చెసిన పాపములు మాత్రము వదలవు. మరుజన్మనిష్ట పడని నన్ను నా కర్మానుభవమును నాశనము చేసి రక్షింపుము.

68. సూరిజనుల్ దయాపరులు నూనృతవాదుల లుబ్దమానవుల్
వీర పతివ్రతాంగనలు విప్రులు గోవులు వేదముల్ మహి
భారముఁదాల్పగా జనులు పావనమైన వేదముల్ మహి
భారముఁదాల్పగా జనులు పావనమైన పరోపకార స
త్కార మెఱుంగలేరకట దాశరథీ కరుణాపయోనిధీ.

దశరథ నందనా! రామా! వివేకులు, దయాపరులు, సత్యసంధులు, అలుబ్దమానవులు, పతివ్రతా శిరోమణులు, బ్రాహ్మణులు, గోవులు, వేదములు భూభారము వహించు పుణ్యాత్ములు. వీరిని పూజించుట నావంటి అవివేకులు తెలిసికోలేకున్నారు.

ఇక్కడ నుండి దశావతార వర్ణనమొదలౌతుంది.

మత్స్యావతారము : -

69. వారిచరావతరామున వారధిలోఁజొరబాణిఁక్రోధవి
స్తారగుడైన యానిగమతస్కర వీర నిశాచ రేంద్రునిం
జేరి వధించి వేదముల చిక్కెడలించి విరించికిన్ మహో
ద్దారతనిచ్చి తీవెగద దాశరథీ కరుణాపయోనిధీ.

ఇక్కడనుండి దశావతార వర్ణన మొదలవుతుంది. మత్స్యావతారమున సముద్రములో చొచ్చుకుపోయి అతికోపిష్టియైన, వీరుడైన వేదములను దొంగిలించిన రాక్షసుని చంపి, వేదములను రక్షించి, బ్రహ్మకు వాటిని ఔదార్యముతో తిరిగి ఇచ్చినావు కదా. అట్టి నవు నన్ను రక్షింపుము.

కూర్మావతారము : -

70. కరమనురక్తి మందరము గవ్వముగా యహిరాజు ద్రాడుగా
దొరకొని, దేవదానవులు దుగ్ధపయోధిమథించుచున్నచో

ధరణిలింప లోకములు తల్లడమందఁగఁ గూర్మమై ధరా
ధరము ధరించితీవె కద దాశరథీ కరుణాపయోనిధీ.

అత్యాశతో దేవదానవులు, పాలసముద్రమును అమృతం కొరకు చిలికారు. దానికి మందర పర్వతమును కవ్వముగా, ఆదిశేషుని త్రాడుగా చేసికొన్నారు. ఆ ధాటికి భూమికంపించింది. అప్పుడు కూర్మావతారమెత్తి మందర పర్వతము మోసి అమృత సంపాదనకు తోడ్పడిన నీవు అదేవిధముగా నామనసులో కూడా అమృతమును నింపుము.

వరాహావతారము : -

71. ధారుణి జాఁపజుట్టిన విధంబునఁ గైకొని హేమనేత్రుఁడ
వ్వారిధిలోన దాఁగినను వాని వధించి వరాహమూర్తివై
ధారుణిఁదొంటికై వడిని దక్షిణశృంగమునన్ ధరించి
స్తార మొనర్చితీవెకద దాశరథీ కరుణాపయోనిధీ.

పూర్వము హిరణాక్షుడను రాక్షసుడు భూమిని చాపగ చుట్టి ఎత్తికొని పోయి సముద్రములో దాక్కొని యుండగా, నీవు వరాహావతారము దాల్చి, ఆ రాక్షసుని చంపితివి. భూమిని నీ కుడిపంటి కోరయందు దాల్చి రక్షంచితివి. అట్లే నన్ను కూడా రక్షింపుము.

నరసింహావతారము : -

72. పెట పెట నుక్కుకంబమున బీకరదంత నఖాంకుర ప్రభా
పటలము గప్ప నుప్పతిరి భండనవీది నృసింహ భీకర
స్ఫుటపటుశక్తి హేమకశిపున్ విదళించి సురారి పట్టినం
తటఁగృపఁజూచితీవెకద దాశరథీ కరుణాపయోనిధీ.

భయంకరమైన కోఱలతో, గోళ్ళ కొనల మెరుపుతో కూడిన శక్తి క్రప్పగా నృసింహ రూపుడవై హిరణ్యకశిపుని చీల్చి చెండాడి నట్లు, నాపాపములను భయంకరమైన, స్పష్టమైన, సామరస్యమైన శక్తితో చీల్చి చెండాడి, దయతో ప్రహ్లాదుని కాచినట్లు నన్నును కావుము.

వామనావతారము :-

73. పదయుగళంబు భూగగన భాగములన్ వెసనూ నివిక్రమా

స్వదమగునబ్బలీంద్రునొక పాదమునం దలక్రిందనొత్తి మే
లొదవజగత్త్రయంబుబురూహూతున కియ్య వట్లుండవై న చి
త్సదలమూర్తి వీకెకద దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా!వామనుడవై బలి చక్రవర్తిని మూడడుగుల నేల దానమడిగి ఒక పాదమును భూమి యందుంచి, రెండవ పాదమును ఆకాశమునందుంచి, మూడవపాదమును బలవంతుడైన బలిచక్రవర్తిశిరస్సునందుంచి త్రివిక్రముడవై బలిని అణచిన విధముగా నా పాపములనే పీడను తొలగింపుము.

పరశురామావతారము :-

74. ఇరువదియొక్క మాఱు ధరణీశుల నెల్లవధించి తత్కళే
బర రుధిర ప్రవాహమున బైతృక తర్పణ మొప్పఁజేసి భూ
సురవర కోటికిన్ ముదము సొప్పడ భార్గరామమూర్తివై
ధరణినొసంగితీనె కద దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ రామా! నీవు భృగు వంశమున జన్మించి, పరశురాముడవై తండ్రిని హతమార్చిన కార్తవీర్యార్జుని మీద కోపంతో దుష్ట క్షత్రియుల పీడను ధరిత్రికి తొలగించినావు. వారి నెత్తుటి ధారలతో పితృదేవతలకు తర్పణ ఇచ్చావు. అట్లు జయించిన భూమిని బ్రాహ్మణోత్తములకు దానము నొసిగావు. అదే విధంగా నా పాపముల నే పీడను తొలగింపుము.

రామావతారము :-

75. దురమునఁదాకటకందునిమి ధూర్జటివిల్ దునుమాడి సీతన్
బరిణయమంది తండ్రి పనుపన్ ఘనకానన భూమికేఁగి దు
స్తర పటు చండ కాండ కులిశాహతి రావణ కుంభకర్ణ భూ
ధరముఁగూల్చి తీవె కద దాశరథీ కరుణాపయోనిధీ.

ఓ దశరథ రామా! మానవుడే మహనీయుడనే విధంగా ధర్మ మాచరించి చూపిన నీవు మమ్ము ధర్మమార్గము తప్పకుండునట్లు దీవింపుము. తాటకను సంహరించి, శివధనుర్భంగముకావించి, సీతను వివాహమాడి, తండ్రిఆజ్ఞతో అడవులకేగి, రావణ, కుంభకర్ణాది దుష్టదానవుల సంహరించిన రామా! నీ చరిత్ర మాకాదర్శమగు నట్లుగా దీవింపుము. రామాయణ గాథనంతనూ సంక్షిప్తంగా ఒక్క శతకంలో ఎంత బాగా చెప్పాడో కదా!

బలరామావతారము :-

76. అనుపమ యాదవాన్వయ సుధాబ్ధి సుధానిధి కృష్ణమూర్తి నీ
కనుజుఁడుగా జనించి కుజనావళినెల్ల నడంచి రోహిణి
తనయుఁడనంగ బాహుబలదర్పమునన్ బలరామమూర్తి వై
తనరిన వేల్పు నీవెకద దాశరథీ కరుణాపయోనిధీ.

శ్రీకృష్ణుని సోదరునిగా, రోహిణీదేవి కుమారునిగా, బలరాముడవై దుష్టసమూహమును ఖండించిన నీ భుజ బలము నన్ను బ్రోచుగాక.

బుద్ధావతారము :-

77. సురలు నుతింపగాఁ ద్రిపుర సుందరులన్ వరియింప బుద్ధ రూ
పరయగఁదాల్చితీవు త్రిపురాసురకోటి దహించునప్పడా
హరునకుఁదోడుగా వరశరాసన బాణముఖోగ్రసాధనో
త్కరమొనరించి తీవెకద దాశరథీ కరుణాపయోనిధీ.

తరచి చూడగ దేవతలు పూజింపగ త్రిపురాపురీ సుందరీ మణులను వరించుటకై బుద్ధావతారముధరించి తివి. త్రిపురా సుర సంహారమునకు పరమశివునకు తోడుగా, సాధనమును సమకూర్చిన నీవు బుద్ధుడవై మాకు సద్బుద్ధిని యొసగుము.

కల్క్యవతారము :-

78. సంకరదుర్గమై దురిత సంకులమైన జగంబుఁజూచి స
ర్వంకషలీల నుత్తమ తురంగమునెక్కి కరాసిబూనీ వీ
రాంకవిలాస మొప్పఁగలికాకృతి సజ్జనకోటికిన్ నిరా
తంకమొనర్చి తీవెకద దాశరథీ కరుణాపయోనిధీ.

వర్ణసంకరము చేత ఛేదించుటకు వీలుకాని పాపములతో నిండి ధరిత్రిని మేలుజాతిగుర్రమును అధిరో హించి, చేతియందు కత్తిని పట్టుకుని కల్కి అవతారమున వీర భోగ వసంతరాయలవై సజ్జనుల బ్రోచెడి నీవు దురాచారములను ఖండింపుము.

79. మనముననూ హపోహణలు మర్వకమొన్నె, కఫాధిరోగముల్

దనువుననంటి మేనిబిగి దప్పకమున్నె నరుండ మోక్ష సా
ధన మొనరింపఁగావలయుఁతత్త్వవిచారముమాని యుండుట
ల్తనువునకున్ విరోధమిది దాశరథీ కరుణాపయోనిధీ.

నీ గురించి చింతన చేయక పోవడమే శరీరానికి గొప్ప శత్రువు వంటిది. ఊహాశక్తి నశింపక మునుపె, శరీరం రోగపీడితం కానపుడే నిన్ను నిశ్చలచిత్తుడనై ధ్యానించునట్లు జేయుము.

80. ముదమునకాటపట్టు, భవమోహమదద్విరదాంకుశంబు, సం
పదలకొటారు, కోరికల పంట, పరంబునకాది, వైరుల
న్నదలజయించు త్రోవ విపదబ్ధికి నావ గదా సదా భవ
త్సదమలనామసంస్మరణ దాశరథీ కరుణాపయోనిధీ.

'రామా'! అను నీ నామస్మరణ శాశ్వతానందము కల్పించునటువంటిది. మోక్షమునకు మూలము.ఆపదల సముద్రమునకు నావ. మోహమనెడి మదించిన ఏనుగును అంకుశము వలె పొడుచును. ఐశ్వర్యముల నిచ్చు ధనాగారము. కోరిన కోర్కెలను తీర్చును. సంగ్రామమున విజయమొసగునది.

81. దురితలతానుసార భవదుఃఖ కదంబము రామనామ భీ
కరతర హేతచేఁదెగిఁ కకావికలై చన కుండనేర్చునే
దరికొన మండుచుండు శిఖ దార్కొనివన్ శలభాదికీటకో
త్కరము విలీనమై చనదె దాశరథీ కరుణాపయోనిధీ.

రామా మండుచున్న అగ్నిపై దండెత్తిన మిడతలగుంపు ఆ అగ్నికి ఆహుతు అయినట్టుగా నీ నామస్మరణ మోక్షము నిచ్చుటయేకాక పలు జన్మ పాపములను ఖండించు కత్తివంటిది.

82. హరిపదభక్తి నింద్రియజయాన్వితు డుత్తము డింద్రియంబులన్
మరుగక నిల్పనూఁదినను మధ్యముఁ డింద్రియపారవశ్యుడై
పరగినచో నికృష్ణుడని పల్కగఁ దుర్మతినైన నన్ను నా
దరమున నెట్లు కాచెదవొ దాశరథీ కరుణాపయోనిధీ.

ఎల్లప్పుడు విష్ణుమూర్తి పాదపద్మములయందు భక్తికలిగి ఇంద్రియములను జయించిన వానిని ఉత్తము డందురు. ఇంద్రియములకు వశము కాకుండా నిగ్రహించుటకు ప్రయత్నించిన వానిని మధ్యముడం దురు. ఇంద్రియములకు బానిస అయిన వానిని అధముడందురు. నేను చెడ్డ బుద్ధికలవాడను, అట్టి నన్ను ఏరీతిగ కాపాడెదవో రామా!

83. వనకరి చిక్కె మైనసకు, వాచవికిం జెడిపోయె మీను, తా
వినికికిఁ జిక్కెఁజిల్వ గమవేదుఁఅు జెందెను లేళ్ళు తావిలో
మనికి నశించెదేటి తరమా యిరుమూఁటిని గెల్వ నైదు సా
ధనముల నీవె కావఁదగు దాశరథీ కరుణాపయోనిధీ.

ప్రకృతి నుంచి మనం నేర్చుకోవాల్సిందెంతో ఉంది. పంచేంద్రియములకు బానిస అయితే, ఎంత నష్టపో తామో తెలుస్తుంది.అడవి ఏనుగు దేహ చాపల్యమునకు చిక్కెను. అది చర్మేంద్రియము నకులోనయ్యెను. చేప ఎఱను చూసి జిహ్వేంద్రియములకు ఆశపడి చిక్కెను. పాము, నాగస్వరమును వినుచు, శ్రవణేంద్రి యమునకు లోనయి నశించెను. లేడులు నేత్రేంద్రియమునకు ఆశపడి నశించెను. తుమ్మెద పరిమళ మున కాశపడి ఘ్రాణేంద్రియమునకు వశపడి నశించెను. ఈ పంచేంద్రియములను గెలుచుట నాతరమా? వానిని గెలుచుటకు నీవే తోడ్పడవలెను.

84. కరములుమీకు మ్రొక్కు లిడ కన్నులు మిమ్మునె చూడ జిహ్వ
మీ స్మరణదనర్ప వీనుల భవత్కధలన్ వినుచుండ నాస మీ
యఱుతను బెట్టు పూసరుల కానగొనం బరమాత్మ సాధనో
త్కర మిది చేయవే కృపను దాశరథీ కరుణాపయోనిధీ.

చేతులు నీకు నమస్కరించు చున్నవి. కన్నులు నిన్నే చూచు చున్నవి. నాలుక నిన్నే స్మరించుచున్నది. వీనులు నీ కథామృతమును గ్రోలుచున్నవి. ముక్కు నీ పూలపరిమళములను ఆశ్వాదించుచున్నది. ఇట్లు చేయుట మోక్షమునకు గొప్ప మార్గము. అట్లు పంచేద్రియములు నిన్నే తలచి మ్రొక్కేటటువంటి భక్తి నాకు అనుగ్రహింపుము.

85. చిరతభక్తి నొక్క తులసీదళ మర్పణ సేయువాఁడు భే

చర గరుడోరగ ప్రముఖ సంఘములో వెలుఁగన్ సదాభవ
స్ఫర దరవింద పాదములఁ బూజ లొనర్చివారికెల్ల ఁద
త్ఫర మరచేతిధాత్రి గత దాశరథీ కరుణాపయోనిధీ.

ఒక్క తులసి దళము భక్తితో సమర్పించి నంతనే వాడు గంధర్వ, గరుడ, పన్నగులయందు ఒకడై ప్రకాశిం చుచుండును. బహు కాలము నీపదసేవ జేసిన వారు కూడా ఊర్ధ్వలోకములందు నివసించు చుందురు. ఎల్లవేళలా నీ పాదార్చన చేయు వారికి పరమపదము అరిచేతిలో వుసిరిక.

86. భానుఁడు తూర్పునందు గనుపట్టినఁ బావక చంద్ర తేజముల్
హీనత జెందునట్లు జగదేక విరాజితమైన నీ పద
ధ్యానము సేయుచున్నఁ బరదైవ మరీచు లడంగకుండునే
దానవ గర్వ నిర్దళన దాశరథీ కరుణాపయోనిధీ.

రాక్షసుల గర్వమును హరించి, వారిని హతమార్చిన రామ! నీ అనితరకాంతి ముందు, సూర్యుని ముందు చంద్రాగ్నుల కాంతి చిన్న బోయినట్లే, ఇతర దేవతల కాంతి క్షీణించును.

87. నీ మహనీయ తత్త్వరస నిర్ణయబోధ కథామృతాబ్ధిలోఁ
దా మును గ్రుంకులాడక వృథాతనుకష్టముజెంది మానవుం
డీ మహిలోక తీర్థముల నెల్ల మునింగిన దుర్వికార హృ
త్తామస పంకముల్ విడునె దాశరథీ కరుణాపయోనిధీ.

నీ నామ నిశ్చల జపమునకు కోటి నదులస్నానము, తీర్థయాత్రలు సరికావు. నీ నామమే సర్వోత్కృష్టమ యినది. నీ మహనీయ మనెడి అమృత సాగరమునందు పూర్తిగా మునిగినచో జ్ఞానము చేకూరును. మన స్సులోని మాలిన్యము నశించును.

88. కాంచన వస్తు సంకలితకల్మష మగ్నిపుటంబు బెట్టి వా
రించినరీతి నాత్మనిగిడించిన దుష్కర దుర్మలత్రయం
బంచిత భక్తియోగ దహనార్చిఁ దగుల్పక పాయునే కన
త్కాంచనకుండలాభరణ దాశరథీ కరుణాపయోనిధీ.

ప్రకాశించు కర్ణాభరణ ములు దాల్చిన రామా! బంగారమునకు అంటుకొన్న మాలిన్యము తొలగించవలె నన్న ఆ బంగారమును పుటము వేయవలెను. మనో మాలిన్యములను తొలగింపవలెనన్న ఆ మనసును నీయందు లీనము చేయవలెను. భక్తియోగమనెడి అగ్నిజ్వాలలో పుటము వేయకున్నచో, అందలి మాలిన్య ములు నశించవు కదా?

89. నీసతి పెక్కుగల్ములిడ నేర్పరిఁలోక మకల్మషంబుగా
నీ సుత చేయు పావనముఁ నిర్మిత కార్యధురీణ దక్షుఁడై
నీ సుతు డిచ్చు వాయువును, నిన్ను భజించిఁనగల్గకుండనే
దాసులకీప్సితార్థములు దాశరథీ కరుణాపయోనిధీ.

నీ భార్య లక్ష్మిదేవి సకల సంపదలనొసగును. నీ పుత్రిక గంగాదేవి సమస్త పాపములను తొలగించును. మీ కుమారుడు,సృష్టికర్తయైన బ్రహ్మ ఆయుర్దాయమునిచ్చును.నిన్నే కోరి భజించిన ప్రయోజనములుకలుగవే.

90. వారిజపత్రముందిడిన వారి విధంబున వర్తనీయ మం
దారయ రొంపిలోన దనువంటని కుమ్మరిపుర్వులీతి సం
సారమునన్ మెలంగుచు విచారగుఁడై పరమొందుగాదె స
త్కారమెఱింగి మానవుఁడు దాశరథీ కరుణాపయోనిధీ.

తామరాకుపై నీటి బొట్టువలె బురదలో నివసించు కుమ్మరి పురుగుకు బురద అంటని మాదిరిగా మానవు డు జనక రాజర్షివలె సంసారియయ్యును విరాగివలె నుండవలెను.

91. ఎక్కడి తల్లిదండ్రి సుతులెక్కడివారు కళత్రబాంధవం
బెక్కడ, జీవుఁడెట్టి తనువెత్తిన బుట్టుచు బోవుచున్న నా
డొక్కడె పాపుణ్యఫల మొందిన నొక్కఁడె కానరాడు నే
ఔక్కడు వెంటసంటి భవమొల్లనయా కృపజూడవయ్య నీ
టక్కరి మాయలందిడక దాశరథీ కరుణాపయోనిధీ.

తల్లి దండ్రులు, కుమారులు, భార్య, వీరంతా ఎక్కడినుంచి వచ్చారు? ఎన్నో జన్మలనెత్తుతూ, బంధముల తగుల్కొని జీవించి మరణించునది దేహమే కాని, అన్నింట ప్రకాశించు జీవుడు ఒకడే. అన్ని జన్మల పాప

పుణ్యములను జీవుడు తానే అనుభవించవలెను కాని ఎవరూ తోడురారు. నాకు మరుజన్మమీద ఆశలేదు. హే రామా!నన్ను ఈ సంసార బంధములనించి విముక్తుని చేసి జీవన్ముక్తిని ప్రసాదించుము కరుణాసాగరా!

92. దొరసిన కాయముల్ముదిమి దోఁచినఁజూచి ప్రభుత్వము ల్సిరు
లస్థిరముల్ గాగజూచి మఱిమేదినిలోఁ దమతోడివారు ముం
దరుగుటజూచి, జూచి తెగునాయువు వెఱుంగక మోహపాశము
ల్దరుగని వారి కేమిగతి దాశరథీ కరుణాపయోనిధీ.

శరీరము వృద్ధాప్యములో శుష్కించినా, రాచరికములు, సిరులు అశాశ్వతములైనవివని తెలిసినా, తోటివారు చనిపోయినప్పుడు తాను కూడా ఒకరోజు చనిపోవలసిందేనని తెలిసినా మోహములో పడుతున్నాము. అట్టి ఈ వ్యామోహ పాశములను వదలించి మా విముక్తి మార్గమును చూపవయా దేవా! దీనమందిరా!

93. సిరిగలనాడు మైమఱచి, చిక్కినవాఁడు దలంచి పుణ్యముల్
పొరిఁబొరి సేయనైతినని పొక్కినఁగల్గునె గాలిచిచ్చుపైఁ
గెరలిన వేళఁదప్పికొని కీడ్వడువేళ జలంబు గోరి త
త్తరములఁరన ద్రవ్వినం గలదె దాశరథీ కరుణాపయోనిధీ.

ఐశ్వర్యములలో తులతూగునాడు నేనే గొప్ప వాడినని విఱ్ఱవీగి నిన్నే మరిచితిని. దరిద్రదేవతలకు బానిసనైతిని ఇప్పుడు బాధపడి ఏమి ప్రయోజనము? నీటికోసము బావిని ముందు తవ్వవలెనే కాని అగ్నిజ్వాలలు లేచినప్పుడో దాహముతో నున్నప్పుడో కాదు కదా!అట్టి నను కాపాడవయా దేవదేవా! ఆశ్రితవత్సలా!

94. జీవన మింకఁ బంకమున జిక్కిన మీను చలింప కెంతయున్
దావున నిల్చి జీవనము తద్దయుఁ గోరు విధంబు చొప్పడం
దావలమైనఁదాని గుఱితప్పనివాడు తరించువాఁడయా
తావకభక్తియోగమున దాశరథీ కరుణాపయోనిధీ.

చెరువు ఎండిపోయి బురద బయట పడినాకూడా అందులోనే నీటిని కోరుకొను చేప మాదిరిగా ఎన్ని కష్టనష్టములు వచ్చిననూ, నిన్ను విడువలేక కొలుచు వానిని నీవును వదలి పెట్టవు.

95. సరసుని మానసంబు సరసజ్ఞుఁడెఱుంగును ముష్కరాధముం
డెఱిఁగి గ్రహించువాఁడె కొల నేకనివాసముగాఁగ దర్దురం
బరయఁగ నేర్చునెట్లు వికసాబ్జమరంద రసైక సారభో
క్తృరమురమిళింద మొందుక్రియ దాశరథీ కరుణాపయోనిధీ.

రసజ్ఞుని మనసును రసజ్ఞుడే గ్రహింపగలడు. కొలనులోనే వసించు కప్ప ఆ కొలనులోని కమలముయొక్క తేనె గ్రహించలేనట్లే మూఢుడైన నీచుడు రసజ్ఞుని వూహ తెలిసి కొనలేడు.

96. నోఁచిన తల్లిదండ్రికిఁ దనూభవుఁడొక్కడెచాలు, మేటి చే
చాఁచనివాఁడు, వేఱొకఁడు చాఁచినలేదన కిచ్చువాఁడు నో
రాఁచి నిజంబకాని పలుకాడనివాఁడు రణంబులోన మేన్
దాచనివాడు భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

తల్లి దండ్రుల పూర్వజన్మ పుణ్యఫలము వలన ఎవరిని యాచించకుండ, అడిగినవారికి లేదనకుండ, అస త్యము పలుకక, యుద్ధరంగమున జంకకనుండు గుణవంతు డయిన ఒక పుత్రుడు పుట్టినా తల్లిదండ్రు లకే గాక వంశములకే, నీ వలనే ఖ్యాతిదేగలడు.

97. శ్రీయుత జానకీరమణ చిన్మయరూప రమేశ రామ నా
రాయణ పాహిపాహి యని ప్రస్తుతి జేసితి, నామసంబునం
బాయక కిల్బిషవ్రజ విపాటన మందగజేసి, సత్కళా
దాయి ఫలంబు నాకియవె దాశరథీ కరుణాపయోనిధీ.

నిన్ను నేను జానకీపతీ! లక్ష్మీ వల్లభా! సంపద ప్రదాతా, చిన్మయ రూపా, రామా, నారాయణా అని అన్ని సమయములందు విడువక స్తోత్రము చేయు చుందును. దానికి ఫలముగా నీవు నాహృదయము నందు ఎల్లవేళలా కొలువు దీరుము. నా పాపములను నశింపజేయుము. నాకు ముక్తి నిమ్ము.

98. ఎతంటి పుణ్యమో శబరి యెంగిలిగొంటివి వింతగాదె, నీ
మంతనమెట్టిదో యుడుతమైని కరాగ్ర నఖాంకురంబులన్
సంతసమందఁజేసితివి, సత్కులజన్మములేమి లెక్క వే

దాంతముగాదె నీ మహిమ, దాశరథీ కరుణాపయోనిధీ.

శబరి ఎంగిలి పళ్ళుతిని, ఉడుత సహాయమునకు మెచ్చి దాని శరీరమున నీ గోటిచారలు గీసి, వారిని జీవన్ముక్తులు చేసిన నీ దయ నన్ను తప్పక రక్షించును. తక్కువ జన్మలకే మోక్షమొసంగిన నీకు ఉత్తమ జన్మలకు ముక్తిని ఒసగుట కష్టము కాదు. నీ మహత్వము నా లాంటి వారికి తెలియరాని వేదాంతమే కదా?

99. బొంకనివాఁడెయోగ్యు డరి బృందము నెత్తినచోటఁ జివ్వకుం
జంకనివాఁడె జోదు, రభసంబున నర్థికరంబు సాఁచినం
గొంకనివాఁడె దాత, మిమ్ముఁగొల్చి భజించిన వాఁడెపో నిరా
తంక మనస్కుఁ డెన్నగను దాశరథీ కరుణాపయోనిధీ.

ఉత్తముడే సత్యవాది. యుద్ధమున జంకని వాడే ధీరుడు. అర్థిని వెనుకకు పంపనివాడే దాత మిమ్ము సేవించువాడే మంచి మనసుకలవాడు .

100. భ్రమరము కీటకంబుఁగొని పాల్పడిఝుంకరణోపకారియై
భ్రమరముగా నొనర్చునని పల్కుటఁజేసి భవాది దుఃఖసం
తమసమెడల్చి భక్తసహితంబుగ జీవుని విశ్వరూప త
త్త్వముధరించుటేమరుదు దాశరథీ కరుణాపయోనిధీ.

భ్రమర కీటక న్యాయమున నీ నామస్మరణ మమ్ముల పరమాత్మ స్వరూపునిగా జేయును. కీటకము చుట్టూ పరిభ్రమించి, భ్రమరము దానిని కూడా భ్రమరము చేయును. అట్లే నీ నామస్మరణ మా దుఃఖములనెడి అంధకారములను పారద్రోలును.

భద్రాచల రామదాసు తన భక్త్యావేశముతో రాముని పరి పరి విధాల వేడు కొనటమే ఈ శతక ముఖ్యోద్దేశము. రామ నామ మాధుర్యము చేత రామా! రామా! అన్ని ఎన్నిమార్లు ఉచ్చరించి ననూ విసుగు కలగదు. తృప్తి కలగదు. ఆ నామమే తిరిగి తిరిగి పునశ్చరణ చేయుదమని రామదాసు ఉవాచ. ఆ రామనామ మాధుర్యమును ఎన్నో రకాలుగా కీర్తించినాడు.